



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం, ఏప్రిల్ 7, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## సామాన్యుడి ఇంట సన్నబియ్యంతో భోజనం చేసిన సీఎం రేవంత్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

సారపాకలో ఓ సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంటికి విచ్చేసిన సీఎం


పేదవాడి కళ్లల్లో ఆనందం చూశానంటూ ట్వీట్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడు మండలంలో ఉన్న సారపాకలో పర్యటించారు. ఈ సందర్భంగా, ఆయన సన్నబియ్యం పథకం ద్వారా లబ్ధి పొందిన ఒక వ్యక్తి ఇంటికి విచ్చేశారు. సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు. వారి జీవన పరిస్థితులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ అనుభవంపై సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియాలో స్పందించారు. పేదవాడి ఇంట కంచంలో సన్నబియ్యం... కళ్లల్లో ఆనందం... స్వయంగా రుచిచూశానని భావోద్వేగభరితంగా వివరించారు. సారపాకలో... స్వయంగా లబ్ధిదారుల ఇంట

(మిగతా 2వ పేజీలో)



## ట్రంప్ టారిఫ్ వార్... కేంద్రమంత్రికి లేఖ రాసిన సీఎం చంద్రబాబు



వివిధ దేశాలపై సుంకాలు పెంచిన ట్రంప్

భారత్ పై 27 శాతం టారిఫ్ పెంపు

దేశీయ ఆక్వారంగం కుదేలవుతోందని చంద్రబాబు ఆందోళన

తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ కేంద్రమంత్రి పియూష్ గోయల్ కు లేఖ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ యుద్ధానికి తెరలేపడంతో ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు మొదలయ్యాయి. ఎక్కడో ఉన్న ట్రంప్ విధించిన సుంకాల కారణంగా ఇక్కడ ఏపీలోని ఆక్వారంగం కూడా ప్రభావితమవుతోంది. దీనిపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆయన నేడు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ కు లేఖ రాశారు. భారత్‌పై అమెరికా 27 శాతం సుంకం విధింపు కారణంగా దేశీయ ఆక్వా రైతులు నష్టపోతున్నారని తన లేఖలో పేర్కొన్నారు. అమెరికా ప్రభుత్వం విధిస్తున్న అధిక సుంకాలను తగ్గించాలని, తద్వారా ఆక్వా ఉత్పత్తులకు మినహాయింపు కల్పించాలని ఆయన ఆ లేఖలో కోరారు. అధిక టారిఫ్ ల వల్ల మన ఆర్డర్లను ఇతర దేశాలు రద్దు చేసుకుంటున్నాయని, దీంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కోల్డ్ స్టోరేజిల్లో నిల్వ చేయడానికి కూడా స్థలం లేదని ఆయన తెలిపారు. రాష్ట్ర జీడీపీలో మత్స్యరంగం ఒక ముఖ్యమైన భాగమని గుర్తు చేస్తూ, ఈ సంక్షోభ సమయంలో

(మిగతా 2వ పేజీలో)



2లో

## వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం

- భద్రాద్రిలో శ్రీరామనవమి వేడుక
- పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి
- ముఖ్యమంత్రి పర్యటన, ట్రాఫిక్ ఆంక్షలతో ఇబ్బంది పడిన భక్తులు
- నేడు శ్రీరాముడికి పట్టాభిషేకం

## సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబి ఎన్నిక



మదురై: సీపీఎం ప్రధాన కార్యదర్శిగా కేరళకు చెందిన సీనియర్ నేత మరియమ్ అలెగ్జాండర్(ఎంఏ) బేబి ఎన్నికయ్యారు. తమిళనాడులోని మదురైలో ఆదివారం జరిగిన సీపీఎం 24వ ఆల్ ఇండియా కాన్ఫరెన్స్‌లో ఈ ఎన్నిక జరిగింది. కొందరు నేతలు ఆల్ ఇండియా కిసాన్ సభ(ఏఐకేఎస్) అధ్యక్షుడు అశోక్ ధవాలేను ఈ పదవికి బలపరిచారు. మెజారిటీ సభ్యుల మద్దతుతో బేబి ఎన్నికైనట్లు ప్రకటించారు. కొత్తగా ఏర్పాటైన 18 మందితో కూడిన పార్టీ అత్యున్నత నిర్ణాయక మండలి పొలిట్ బ్యూరో ఎంఏ బేబిని ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకుంది.

2లో

## దేశానికే తలమానికం

తమిళ మాధ్యమంలో వైద్యవిద్య అందించాలని స్టాలిన్ ప్రభుత్వానికి సూచన

తమిళనాడుకు భారీగా నిధులు కేటాయిస్తున్నామని స్పష్టీకరణ

మోదీ కార్యక్రమానికి గైర్హాజరైన తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్



చెన్నై: తమిళనాడులోని రామేశ్వరంలో నూతన పంబన్ రైల్వే వంతెనను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. దేశంలో మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సీ బ్రిడ్జిగా రికార్డుకెక్కిన ఈ వంతెనను జాతికి అంకితం చేశారు. ఈ వంతెన దేశానికే తలమానికం అని వ్యాఖ్యానించారు. అలాగే రామేశ్వరం-తాంబరం (చెన్నై) కొత్త రైలుకు పచ్చజెండా ఊపారు. వర్టికల్ బ్రిడ్జి గుండా రాకపోకలు సాగించే కోస్ట్‌గార్డ్ షిప్‌ను సైతం ప్రారంభించారు.

అనంతరం సభలో పాల్గొన్నారు. ఈ కీలకమైన కార్యక్రమానికి తమిళనాడు సీఎం స్టాలిన్ గైర్హాజరయ్యారు. ఆదివారం ఉదకమండలంలో అధికారిక కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉండడంతో తాను రాలేకపోతున్నట్లు ముందుగానే సమాచారం ఇచ్చారు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్ర ప్రభుత్వ తీరుపట్ల ఆగ్రహంతో ఉన్న స్టాలిన్ ప్రధాని మోదీ కార్యక్రమానికి

(మిగతా 2వ పేజీలో)



## నేడు, రేపు అల్లూరి జిల్లాలో డిప్యూటీ సీఎం పర్యటన

పాడేరు: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోమ, మంగళవారాలు అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీలో పర్యటించనున్నారు. సోమవారం ఉదయం హైదరాబాద్ నుంచి విమానంలో బయలుదేరి

## ‘కంచ’ పోరు ఆగదు

హెచ్‌సీయూ విద్యార్థుల పోరాటంపై ప్రభుత్వం అపవాదులు

వర్సిటీ తరలింపు, ఎకో పార్క్ అంటూ కుయుక్తులు

బహిరంగ లేఖలో కేటీఆర్



హైదరాబాద్: కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల అడవిని శాశ్వతంగా కాపాడుకునేందుకు హెచ్‌సీయూ విద్యార్థులు చేస్తున్న అపూర్వ పోరాటంపై ప్రభుత్వం అపవాదులు వేస్తూ, బెదిరింపులకు దిగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. విద్యార్థులు నిస్వార్థంగా, ఉదాత్త లక్ష్యాలతో చేపట్టిన ఈ ఆందోళన అద్భుతమని ప్రశంసించారు. పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులు చేస్తున్న పోరాటానికి

(మిగతా 2వ పేజీలో)

## తెలంగాణలో రబ్బర్‌స్టాంప్ పాలన

హెచ్‌సీయూ విషయంలో కాంగ్రెస్ ఇంచార్జ్ సూచనలేంటి?: బండి సంజయ్





## బండి సంజయ్‌కు టీపీసీసీ స్ట్రాంగ్ కౌంటర్



## ‘హైదరాబాద్‌లో కూర్చొని మాట్లాడటం కాదు.. అది చేసిన కేసీఆర్ పుణ్యం’

::: మాజీమంత్రి హరీశ్‌రావు

# అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు







కాప్రా,వార్త మిర్రర్, ఏప్రిల్ 6:సర్కిల్ పరిధిలోని కాప్రా,ఏఎస్ రావు నగర్,చర్లపల్లి,మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్, మల్లాపూర్,నాచారం డివిజన్లలో వాడవాడలా శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని దేవాలయాలను వివిధ రకాల పుష్పాలతో అలంకరణ చేశారు.వివిధ కాలనీల సంఘాలు ముందుకు వచ్చి తాత్కాలిక మండపాలను పరిధిలో ఏర్పాటుచేసి శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవాలను వేద పండితులచే జరిపించారు.కళ్యాణ మహోత్సవాల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కుషాయిగూడ ఇండస్ట్రియల్ ఏరియాలో ఎస్ఎస్ఆర్కే ప్లాజాలో ఆడిటర్ కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించి అన్నదానం చేశారు.సాయంత్రం నాలుగు గంటలకు ఘనంగా శోభాయాత్ర కొనసాగింది.మహిళలు దాండియా ఆడుతూ,సంప్రదాయ నృత్యాలు చేస్తూ, భజనలు,భక్తి పాటలు పాడుతూ కుషాయిగూడ ఇండస్ట్రియల్ ఏరియా నుంచి ఈసీఐఎల్,కమలానగర్, రాధిక చౌరస్తా,భవాని నగర్ మీదుగా ఊరేగింపు కొనసాగింది.బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో చక్రిపురం చౌరస్తా నుంచి భారీ ఊరేగింపు నిర్వహించారు.వేలాదిగా తరలివచ్చిన భక్తులతో శోభాయాత్ర కనుల పండుగగా సాగింది.

## బోయ దేవేందర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 06 : చౌటుప్పల్ మండల పంతంగి గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్ సతీమణి బోయ నవనీత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అపోలో ఆసుపత్రిలో చేర్పించి తమ సొంత ఖర్చులతో వైద్యం చేయించి ఇటీవలే ఆసుపత్రుల నుంచి డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణితో కలిసి ఇంటికి వచ్చి పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగింది. తనంతరం కుటుంబ సభ్యులతో సన్న బియ్యం లబ్దిదారుడు అయిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్ ఇంట్లో వారి కుటుంబం తో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణితో కలిసి సన్న బియ్యం తో భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్, బోయ రామచంద్రం, కడగంచి జనార్దన్, కడగంచి వెంకటేశం, చీరిక అంజిరెడ్డి, ఉబ్బు వెంకటయ్య, చింతల దేవరాజు, రాచకొండ భార్గవ్, చింతల సాయిలు, వీరమల్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 06 : శ్రీరామనవమి పురస్కరించుకుని చౌటుప్పల్ మున్సిపాలిటీ బస్టాండ్ ఆవరణలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిధులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సీతారాముల కల్యాణాన్ని తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతీయ కుటుంబ వ్యవస్థకు ప్రతిబింబంగా, పితృవాక్య పరిపాలకుడిగా, సత్యవాక్య పరిపాలితుడిగా, ఏకపత్నీవ్రతుడిగా, ఆదర్శ పాలకుడిగా శ్రీ రాముని జీవితం స్ఫూర్తిని పంచుతుంది. జీవితకాలంలో ఎదురయ్యే అనేక ఆటుపోట్లను తట్టుకుంటూ సుఖదుఃఖాల అనుభూతులను పొందుతూ ఒక ఆదర్శమయ జీవనాన్ని ఎలా కొనసాగించాలో శ్రీ రామకథ మనకు తెలియజేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వైస్ చైర్మన్ మాజీ బత్తుల శ్రీశైలం గౌడ్, కౌన్సిలర్స్ తాడూరు శిరీష,బొడిగె అరుణ,గోపగోని లక్ష్మణ్ గౌడ్, పోలోజు శ్రీధర్ బాబు,శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, ధర్మకర్తలు కామ్ శెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహ, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు తూర్పునూరి నరసింహ



గౌడ్,తూర్పునూరి మల్లేష్ గౌడ్, బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవతా విగ్రహప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 6 : మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం,ముచ్చర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని ఉట్లపల్లి గ్రామములో శ్రీశ్రీశ్రీ సీతారామలక్ష్మణ, ఆంజనేయ, శ్రీ శివపార్వతీ, నందీ గణపతి, సుబ్రహ్మణ్య, నాగ, నవగ్రహ, ధ్వజస్తంభ, శిఖర దేవతా విగ్రహప్రతిష్ఠా కార్యక్రమంలో ముఖ్యాతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలని,ఆ దేవుళ్ళ కృపకటాక్షాలు ఉట్లపల్లి గ్రామము, మహేశ్వరం నియోజకవర్గం తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి పై ఉండాలని కోరారు,సీతారామలక్ష్మణ, ఆంజనేయ, శ్రీ శివపార్వతీ, నందీ గణపతి, సుబ్రహ్మణ్య, నాగ, నవగ్రహ, ధ్వజస్తంభ, శిఖర దేవతా విగ్రహప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు..

ఈ కార్యక్రమంలోలి బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు



## తార్నాక లక్ష్మీగణపతి దేవాలయంలో ఘనంగా సీతారామ కళ్యాణం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 6 : తార్నాక చౌరస్తాలోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో ఆదివారం ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కళ్యాణం అనంతరం అనంతరం వేలాది మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులతో పాటు వేలాదిగా భక్తులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



మిర్యాలగూడ ఏప్రిల్ 6:- (వార్త మిర్రర్) : మిర్యాలగూడ పట్టణం, మండలంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో వివిధ ఆలయాల్లో కల్యాణోత్సవాల్లో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాలరెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, చిలుకూరు బాలు, పొదిల శ్రీనివాస్, దేశిడి శేఖర్ రెడ్డి, సిద్దునాయక, మాజీ కౌన్సిలర్ రేపాల పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు. పూజల్లో పాల్గొనీ, పల్లకి సేవలో ఉన్నారు, అన్నదానం చేశారు. రైల్వే కాలనీ శ్రీ సాయిదత్త ఆశ్రమంలో ఆదివారం శ్రీ సీతారామ కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీసీతారాముల విగ్రహాలను ప్రకాష్ నగర్, గణేష్ నగర్ లో భారీగా ఊరేగింపు చేశారు. ఆలయ అర్చకులు అజయ్ త్రిపాఠి, అజయ్ పాటక్ ల ఆధ్వర్యంలో కళ్యాణ ఉత్సవాలు కనుల విందుగా జరిపించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, పురుషోత్తం, ఒంగోలు వెంకటేశ్వర్లు, జానకిరాముడు, విక్రం, వాసు, అంజిబాబు, పద్మ, అరుణ, భాగ్యలక్ష్మి, సీత, శ్రీలత, శారద, కళ్యాణి, భవాని, సుకన్య, రమరమాదేవి పాల్గొన్నారు. పట్టణంలోని మెయిన్ బజార్ లోని రామమందిరం వద్ద వేడుకలు నిర్వహించారు. పది రోజుల పాటు ప్రతి రోజూ పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. అదేవిధంగా సీతారాంపురం రామమందిరం వద్ద వద్ద జరిగినకల్యానోత్సవంలో భారీగా భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా శాబునగర్, బంగారుగడ్డ, రామచంద్రగూడెం, చైతన్య నగర్, శాంతినగర్, సంతోష్ నగర్, అశోక్ నగర్, రవీంద్రనగర్, వాసవీ కాలనీ, వాసవీనగర్, ఎన్ఎస్పి క్యాంపు, హనుమాన్ పేట, ఈదులగూడ తదితర ప్రాంతాల్లో కళ్యాణోత్సవాలు, అన్నదానాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. గణేష్ మార్కెట్ నేతాజీ కూరగాయల మార్కెట్ వారి ఆధ్వర్యంలో 47వ శ్రీ సీతారామస్వామి వార్ల కళ్యాణ మహోత్సవ వేడుక నిర్వహించారు. కార్యక్రమంలో నేతాజీ కూరగాయల మార్కెట్ అధ్యక్షుడు ఆహ్మద్ చౌస్, కార్యదర్శి సుంకు శ్రీను, నరేందర్ బాబు, నర్సింగరావు, పందిరి సత్యం, చౌదరి, సుబ్బారెడ్డి, శ్రీనివాస్, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు. కల్లెపల్లిలో జరిగిన కళ్యాణోత్సవంలో ఎమ్మెల్సీ కే.శంకర్ నాయక్ పాల్గొని పూజలు నిర్వహించారు.





## సీతారాముల కళ్యాణంలో మాజీ కార్పొరేటర్ అనిల్ యాదవ్ దంపతులు

బాలాపూర్, వార్త మిర్రర్ : మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ వార్డు డివిజన్ తిరుమల నగర్ కాలనీ హరి హర క్షేత్రం లో జరిగిన శ్రీరామ నవమి సీతారామ కళ్యాణం లో మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ జిల్లేలగూడ మాజీ ఎంపీటీసీ ఎనుగుల అనిత అనిల్ యాదవ్ దంపతులు మరియు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## మోత్కూర్ కొండాపురం లో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

వార్తా మిర్రర్ మోత్కూరు ఏప్రిల్6 : మోత్కూరు మండలం కొండాపురం లోని హనుమాన్ ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది ముఖ్య అతిథిగా మోత్కూరు సబ్ ఇన్స్పెక్టర్ (SI) నాగరాజు దేవతామూర్తుల విగ్రహాలతో ఆలయ ప్రవేశం చేసి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు నీల వెంకటేశం, మన్నే వెంకటేశం, బీసు రవి, బాలగాని శ్రీనివాస్, మన్నే శివ, మన్నే నర్సింహ, నీల వెంకటేశ్వర్లు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు



## సీతారామ కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎల్మెటి అమరేందర్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 6 :శ్రీరామ నవమి సందర్బంగా బాలాపూర్ వేణుగోపాల స్వామి దేవాలయం మరియు బాలాపూర్ దేవతలగుట్ట హనుమాన్ దేవాలయంలో ఘనంగా నిర్వహించబడిన శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవంలో పాల్గొని పత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ కార్యదర్శి యల్మటి అమరేందర్ రెడ్డి, ఆలయాధ్యక్షులు సమరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాళేం నిరంజన్ రెడ్డి, అథాపురం శ్రీనివాస్ రెడ్డి, రామస్వామి అంజనేయులు, రాజేష్ ఠాకూర్ తిరందాస్ శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు



## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా జెండా ఆవిష్కరణ

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్)ఏప్రిల్ 6 : భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జగిత్యాల్ నియోజకవర్గం కార్యాలయం కమల నిలయంలో పార్టీ జెండా ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో నాయకులు దురిశెట్టి మమత, మ్యాకల లక్ష్మి, బద్దెల గంగరాజం, పవన్ సింగ్, అబ్బడి సోమేశ్వర్, కశేటి తిరుపతి, మహేష్, బాపురపు శేఖర్, మల్లారెడ్డి,సింగం పద్మ,, పిండేరు భాను, ప్రియ, గడ్డల లక్ష్మి, సోమ లక్ష్మి, కడార్ల లావణ్య, మామిడాల కవిత రాజగోపాల్, వంశీ, నారాయణ మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి



మిర్యాలగూడ, ఏప్రిల్ 6:-( వార్త మిర్రర్) : మిర్యాలగూడ మండలం దుబ్బతండా గ్రామానికి చెందిన రైతు మాలోతు బద్రు(60) శ్రీనివాసనగర్ గ్రామ శివారులోని మాలోతు బాలు ఆదివారం పొలం వద్దకు పచ్చ గడ్డి కోసెందుకు వెళ్లి పొలంలోని బోరుబావి వద్ద పచ్చగడ్డి కోస్తుండగా ప్రమాదవశాత్తు కొడవలి బోరు మోటర్ విద్యుత్ తీగకు తగిలి కరెంట్ షాక్ తో చనిపోగా మృతుని గురించి వెతుకుతున్న కుటుంబ సభ్యులు మధ్యాహ్నం మూడు గంటల సమయంలో మాలోతు బాలు పొలంలో మృతుని శవాన్ని గుర్తించి మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి శవాన్ని తరలించడం జరిగినదని మృతుని కుమారుడు మాలోతు లచ్చుసాధ్ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది- దోనూరి వీరారెడ్డి

**స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలిపి లక్ష్యంగా పనిచేయాలి - సుర్వి రాజు గౌడ్**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ జెండా ఆవిష్కరించడం జరిగింది,అనంతరం మండలం కేంద్రంలోని 98వ బూత్ లో లచ్చమ్మగూడెం గ్రామంలో పుట్టపాక గ్రామంలో గుజ్జ గ్రామంలో మల్లారెడ్డిగూడెం గ్రామంలో.అల్లందేవిచెర్వు గ్రామంలో.బీజేపీ జెండాలను ఆయా గ్రామాల బూత్ అధ్యక్షులు ఆవిష్కరించడం జరిగింది,ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ 1980 లో మొదలైన భారతీయ జనతా పార్టీ ప్రస్థానం నరేంద్ర మోడీ నేతృత్వంలో వరుసగా మూడుసార్లు గెలిచి, గత 11 సంవత్సరాలుగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, వారి స్పూర్తితో రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు వారితో పాటు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,ఒబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కిలి రాజు యాదవ్, జిల్లా నాయకులు వంగరి రఘు,దాసోజు వెంకటాచారి,సంపతి సుధాకర్ రెడ్డి,ఉష్కాగుల గిరిబాబు,నందగిరి జగత్ కుమార్,బండమీది కిరణ్,కుకుడాల మహేందర్ రెడ్డి,సుర్వి వెంకటేష్ గౌడ్,బూస శీను,ఎలిజాల



శీను,నర్రి నర్సింహా,నెల్లికంటి శ్రీశైలం,చక్రి,గూడూరు మంజునాథ్ రెడ్డి మరియు బీజేపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# కార్మికవర్గ హక్కుల కోసం పోరాడిన యోధుడు బిటి రణధీవే

**ఆయన స్పూర్తితో దోపిడి పీడనలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం**

**వ్య.కా.స రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య**

**సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ**

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి....తన జీవితాంతం కార్మిక వర్గ హక్కుల కోసం పోరాడిన యోధుడు కామ్రేడ్ బీటీ రణదీవే అని ఆయన స్పూర్తితో నేడు పాలకులు అనుసరిస్తున్న మతోన్మాద కార్పొరేట్ విధానాలకు కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడటమే ఆయనకు అర్పించే నిజమైన నివాలి అని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ఆదివారం దొడ్డి కొమరయ్య భవన్ లో సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బీటీ రణదీవే 35వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కార్మికోద్యమ నాయకులు బిటి రణదీవే మహారాష్ట్రలో టెక్స్టైల్ కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారని అన్నారు.యజమానులకు అనుకూలంగా ఉమ్మడి కార్మిక సంఘం లో పనిచేయడం సాధ్యం కానీ స్థితిలో 1970లో ఐక్యత పోరాటాము అనే నినాదంతో సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) ఏర్పడిందన్నారు. సిఐటియు కు మొట్టమొదటి అధ్యక్షులుగా ఎన్నికయ్యారని అన్నారు. జౌలి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న కార్మికుల ఉద్యమ నాయకురాలు విమల ను 1949 లో వివాహం చేసుకున్నారని అన్నారు.కుల, మత, స్త్రీ,పురుష తేడాలతో విడిపోతే కార్మికులు నష్టపోతారని యజమానులకు, పెట్టుబడిదారులకు ,పాలకులకు లాభాలు అని కార్మిక వర్గానికి నష్టాలు అని కష్ట కాలం వస్తుందని ఐక్యత చీలకుండా ఉద్యమం నిర్మించాలని పిలుపునిచ్చారు. నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతుందని అన్నారు. దేశ సంపదను కార్పొరేట్లకు ధార దత్తం చేస్తూ కార్మిక వర్గం




పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వారు జీవించినంత కాలం సోషలిజం స్థాపన కోసం కృషి చేశారని అనేక దఫాలు పోలీసులు అరెస్టులు, జైలుకు వెళ్లడం జరిగిందని సంవత్సరాల తరబడి జైల్లో గడిపారని వారు అన్నారు.కామ్రేడ్ బి టి రణదీవేకు ఇచ్చే నిజమైన నివాళి మార్క్సిజం లేని నిజం మార్గంలో కార్మిక వర్గ రాజ్య స్థాపన కోసం పనిచేయడమే కార్మిక వర్గాన్ని ఐక్యంగా నిలబెట్టడమే కార్మిక వర్గాన్ని ఒక వర్గం గా ఐక్యం చేయడమే కామ్రేడ్ బి టి రణదివే కు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈరోజు నుండి అంబేద్కర్ జయంతి 14 వరకు జరిగే సామాజిక న్యాయ సాధన వారోత్సవాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణ చారి,ఎం వి ఎన్ ట్రస్ట్ ఆర్గనైజర్ పుచ్చకాయల నర్సిరెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్ల మహేష్,సిఐటియు జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు కొండ వెంకన్న, బొల్లు రవీందర్,పి వినోద్ కుమార్,ఇరిగి ఎల్లేష్,పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న-కర్నే రవి చరణ్

**దేవాలయ పున:నిర్మాణానికి సహకరించిన కర్నే స్వాతి కి ఘన సన్మానం**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తా లో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం బ్రహ్మశ్రీ పగిడిమర్రి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి యువ పారిశ్రామికవేత్త, కర్నే రవిచరణ్ హాజరయ్యారు, ఈ వేడుకకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి సీతారాముల కల్యాణాన్ని తిలకించారు.అనంతరం శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ పున:నిర్మాణానికి సహకరించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ సతీమణి స్వాతిని దేవాలయ కమిటీ చైర్మన్ వడ్డేపల్లి రాములు సాగర్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు,మహిళ భక్తులు ఆలయ మర్యాదలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండ గిరి గౌడ్, రాచకొండ రవీంద్ర చారి, గుండమల్ల సతీష్, తెలంగాణ బిక్షం,పార్ల కుర్ల సతీష్, ఏపూరి సతీష్, బకారం నాగరాజు, సాధు వెంకన్న, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కన్నుల పండుగ శ్రీ సీతారాముల కళ్యాణం జరిపించిన మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి దంపతులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 6.... తార్నాక గోకుల్ నగర్ లో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవం వేడుకలను నిర్వహించారు. శ్రీ రామ నవమి పురస్కరించుకొని మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి దంపతుల తో పాటు కొట్టం భూపాల్ రెడ్డి దంపతులు సీతారాముల కళ్యాణ వేడుకలను ఘనంగా జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. కళ్యాణ మహోత్సవం అనంతరం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన మహా ప్రసాదం( అన్నదాన) కార్యక్రమంలో తార్నాక వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక కమిటీ సభ్యులు గోకుల్ నగర్ సొసైటీ సభ్యులు రాజేంద్ర మంత్రం శ్రీధర్ రెడ్డి, ధర్మ వేదం లక్ష్మీ నారాయణ, శివారెడ్డి, వాసు, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా భారతీయ జనతా పార్టీ 46వ వార్షికోత్సవ దినోత్సవం వేడుకలు - ముఖ్యఅతిథిగా ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ ఏప్రిల్ 6 వార్త మిర్రర్ ప్రతినిధి:- భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఊర్కొండ మండలంలోని బిజెపి అధ్యక్షులు కే.రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉదయం ఊర్కొండ మండలంలోని జెండా ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. వారి సమక్షంలో మండల అధ్యక్షులు కె. రాజేందర్ గౌడ్ జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయులు, పరుశరాములు, బ్రహ్మాచారి, ఉపాధ్యక్షులు శివ శంకర్ మల్లేష్ శంకర్ రెడ్డి సందీప్ లక్ష్మణ్ గౌడ్, కొమ్మగొని శీను బండి మల్లేష్ నీలకంఠేశ్వర్ రెడ్డి, ముత్యాలు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామ నవమి వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ హమీద్ పటేల్.

కొండాపూర్ వార్త మిర్రర్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ ఏ బ్లాకు, రాజా రాజేశ్వరి నగర్, ఓయూ ప్రొఫెసర్ కాలనీ, గోల్డెన్ తులిప్ కాలనీ, జనార్ధన్ హిల్స్ కాలనీలలో జరుగుతున్న సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలలో కార్పొరేటర్ హమీద్ పటేల్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా సీతారామచంద్రుల వారికీ ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, ప్రతి ఒక్కరికి శ్రీరామ నవమి పండుగ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా సుద్దపల్లి విజయ్ కృష్ణ, జే. బలరాం యాదవ్, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్, సంతోష్, అజయ్, కొండల విద్యా సాగర్ రెడ్డి, ముప్పా రమణ, విజయ్ శర్మ, పూదోట సౌరయ్య, మద్దిలేటి, శివాజీ, మను సింగ్, కోతి శంకర్, గోపి కృష్ణ రావు, అరుణ్, ఓబుల్ రెడ్డి, శ్రీకాంత్, అజిత్ రెడ్డి, సురేష్, తిరుపతి రావు, సంతోష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## కలసపాటి డెవలపర్స్ అకౌంటెంట్ రమేష్ జన్మదిన వేడుకలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సి.ఎండి రామకృష్ణారావు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్



కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కలసపాటి డెవలపర్స్ ప్రధాన కార్యాలయంలో అకౌంటెంట్ గా పనిచేస్తున్న రమేష్ జన్మదినం సందర్భంగా కలసపాటి డెవలపర్స్ కార్యాలయంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా కలసపాటి డెవలపర్స్ సి ఎండి రామకృష్ణారావు (.ఆర్.కె) హాజరయ్యారు. కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ కె మాట్లాడుతూ ఆ భగవంతుడి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో జీవించాలని, మన ఆఫీసుకు వచ్చే కస్టమర్లకు, మార్కెటింగ్ మిత్రుల పట్ల స్నేహం సహాయ సహకారాల వంటి గుణాలను పెంపొందించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగురు శ్రీను, దేవుడు నాయుడు ( శివ) మార్కెటింగ్ డైరెక్టర్ లు, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా ఎమ్మెల్సీ శంకర్ నాయక్.

మిర్యాలగూడ, ఏప్రిల్ 6:- (వార్త మిర్రర్) ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అన్నారు .ఆదివారం మిర్యాలగూడలో డివిజన్ బహుజన ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానం నిర్వహించి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ సామాజికంగా వెనుకబడిన అన్ని వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పని చేస్తానని ఆయన తెలిపారు ప్రభుత్వ ఫలాలు, అట్టడుగు వర్గాల వారికి అందించే విధంగా వారధిగా పనిచేస్తానని తెలిపారు .ఉపాధ్యాయ సమస్యలు మండలిలో ప్రస్తావించి, ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి ప్రయత్నిస్తానని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల విద్యాధికారి బాలాజీ నాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గుగులోతు గోపి, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాపోలు పరమేష్, TGUS జిల్లా అధ్యక్షులు కుర్ర కృష్ణ కాంత్ నాయక్ ,సి.పి.యస్ జిల్లా అధ్యక్షులు యాకోబ్ , సీనియర్ నాయకులు పసు ల కాశీ యాదవ్, చాపల శ్రీనివాస్,మాలి సైదులు, పులిజాల విష్ణుకుమార్, అంబటి శ్రీనివాస్, మెండే వెంకట్, అంబటి వీరనారాయణ, అక్కి శ్రీనివాస్, సీతారాం నాయక్, భగవాన్ నాయక్, స్కైలాబ్ నాయక్, సైదా నాయక్, పంతులు నాయక్, నాగరాజు, డి వెంకటేశ్వర్లు యాదవ్ ,దయాకర్ ,కపూర తదితరులు పాల్గొన్నారు.




## డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర పోస్టర్ ఆవిష్కరించిన ఆర్ ఎస్ కె ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్, గంజాయి, ఆన్లైన్ బెట్టింగ్ పై యువతకు అవగాహన కల్పిస్తూ సాగే డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర పోస్టర్ ను బిఆర్ఎస్ జిల్లా నాయకులు, ఆర్ ఎస్ కే ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆవిష్కరించారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశలోనే డ్రగ్స్, గంజాయి, బెట్టింగులపై జరిగే అనర్థాలపై అవగాహన కల్పించకపోవడం దురదృష్టకరమన్నారు. విద్యార్థి దశలో నే డ్రగ్స్ వినియోగంపై అవగాహన కల్పించాలని తెలిపారు. డివైఎఫ్ఐ యువనాయకులు డ్రగ్స్ గంజాయి పై ఆన్లైన్ బెట్టింగ్ ల పై యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా యువతకు అవగాహన కల్పిస్తూ సాగే యువ చైతన్య సైకిల్ యాత్ర ను అభినందించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

సంస్థాన్ నారాయణపూర్ ఏప్రిల్ 6 :( వార్త మిర్రర్ ) నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన వెన్రెడ్డి శిశుపాల్ రెడ్డి కి మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన 42000/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును జనగాం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి ఆధ్వర్యంలో లబ్ధిదారునికి అందజేయడం జరిగింది.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది అని అన్నారు.లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన,ప్రజా పాలన చేస్తుందని అన్నారు.సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదగిరి,మంచాల దశరథ, బక్కతట్ల వెంకటేశం,తొలుపునూరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం అందించడమే అంబేద్కర్ కు నిజమైన నివాళి

## - ఉచిత వైద్య శిబిరంలో కెవిపిఎస్

మిర్యాలగూడ, ఏప్రిల్ 6:- (వార్త మిర్రర్)-పేదలకు మెరుగైన వైద్యం అందినప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నిజమైన నివాళులు అని కె వి పి ఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండేటి శ్రీను, పాలడుగు నాగార్జున అన్నారు. జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని వినోబా నగర్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత బడుగు బలహీన వర్గాల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రచించారని ఆ రాజ్యాంగమే నేడు అన్ని వర్గాలకు సంక్షేమం అందిస్తుందని గుర్తు చేశారు. సమాజంలో పేదలు అనేక రుగ్మతులతో ఇబ్బందులు పడుతున్నారని పేదలకు మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించి వారిని ఆదుకోవాలని వైద్యులను సూచించారు. అంబేద్కర్ సూచించిన మార్గాన్ని నేటి యువత ఆచరించాలని కోరారు. సామాజిక సేవ చేయాలని ఆలోచనతో యువత ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఎంతోమంది పేదలకు వైద్య సేవలు అందించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 300 మందికి పైగా వారికి ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, సామాజికవేత్త డాక్టర్ జె రాజు,వీరేపల్లి



వెంకటేశ్వర్లు, మూడవత్ రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, కెవిపిఎస్ జిల్లా నాయకులు రేమిడాల పరశురాములు, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, జనయేత్రీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్ జై భీమ్ ఫౌండేషన్ అధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు దైదసత్యం జై భీమ్ యూత్ అధ్యక్షులు గోలి సందీప్ రిటైర్డ్ సూపర్డెంట్ కోడైరెక్క మట్టయ్య, ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు మాదుగుల శ్రీనివాస్ డాక్టర్లు ఈసం జానకి రాములు కోడి రెక్క వసంత డాక్టర్ పొలిశెట్టి మమత డాక్టర్ బాలాజీ డాక్టర్ నాగు డాక్టర్ వికాస్ తదితరులు పాల్గొన్నారు




## ప్రశాంత్ నగర్ కాలనీ లోని శ్రీరామనవమి వేడుకలలో పాల్గొన్న ఎంపీ మధుయాష్కి గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామారావు

ఎల్బీనగర్,6 ఏప్రిల్ శ్రీరామనవమి వేడుకలను పురస్కరించు కొని ఎల్బీనగర్ నియోజ కవర్గంలోని ఆలయాల కమిటీ, కాలనీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీరామనవమి వేడుకలలో మాజీ ఎంపీ, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మధుయాష్ గౌడ్ హాజరయ్యారు. వనస్థలిపురం డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీను వేడుకలలో మధు యాష్ కి గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు, ముసలి పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుంట్ల నరసింహ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, కనకదుర్గ ఆలయ కమిటీ చైర్మన్ సమ్ రెడ్డి భుజంగారెడ్డి, దాం మహేందర్ యాదవ్ పాల్గొన్నారు.



## శాంతినగర్ లో కన్నుల పండుగ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ ఏప్రిల్ 6... సికింద్రాబాద్ శాంతినగర్ లోని ప్రముఖ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు వందలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో హాజరై అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ, కార్యక్రమంలో దేవస్థాన పాలకవర్గం గౌరవ అధ్యక్షులు నేతి రాములు గుప్తా, చైర్మన్ జాలిగామ పంచముఖి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల రామారావు కోశాధికారి ఇంగువ వెంకటేశం ఉపాధ్యక్షులు మేడి అర్జున్ రావు సహాయ కార్యదర్శులు సార మహేందర్, ఉత్పల నర్సింగ్ రావు తో పాటుపలురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవస్థానం తో పాటు కళ్యాణ మండపాన్ని రకరకాల పూలు, పండ్లతో ఎంతో అందంగా అలంకరించారు.




## ఎంబిబిఎస్ పూర్తిచేసిన విద్యార్థికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అభినందనలు

అమంగల్ ప్రతినిధి వార్త మిర్రర్:నల్గొండకు చెందిన షేక్ ఫిరోజ్ సన్నాఫ్ షేక్ జానీ ఆఫ్జన్ తన ఎంబిబిఎస్ విద్యను. పూర్తిచేసిన సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా డాక్టర్ రేటు పట్టాను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు తోటి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావదినోత్సవ వేడుకలు

మాదాపూర్ వార్త మిర్రర్ : భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినహెూచవం పురస్కరించుకొని చందా నాయక్ తండలో సుమన్ నాయక్ మరియు శ్రీనివాస్ నాయక్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటెస్టెడ్ కార్పొరేటర్ గంగల రాధాకృష్ణ యాదవ్ వచ్చి జెండా ఆవిష్కరణచేశారు.ఈ సందర్భంగా గంగల రాధాకృష్ణ యాదవ్ మాట్లాడుతూ నవభారత నిర్మాత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ సారథ్యంలో అఖండ భారతం వైపు విజయ యాత్ర కొనసాగుతున్న భారతీ జనతా పార్టీ శ్రేణులకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పలువురు సీనియర్ డివిజన్ నాయకులు మహేందర్ యాదవ్ బాలు నాయక్ గురు యాదవ్ నరేష్ రెడ్డి ఈశ్వర్ చింటూ శివ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## చండూరు పట్టణంలోని ప్రాచీన రామాలయంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

**స్వామివార్లకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన చండూరు మాజీ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న.**

**దేవాలయ అభివృద్ధికి 1,10,000 ప్రకటించిన చైర్పర్సన్.**





నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి....నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలోని ప్రాచీన రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకకు చండూరు మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న స్వామివార్లకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ప్రాచీన రామాలయ అభివృద్ధికి (1,10,000)లక్ష పదివేల రూపాయలు తోకల చంద్రకళ వెంకన్న ప్రకటించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ తో పాటు లక్ష్మణ్ దొర, రాజు దొర, అన్నపర్తి శేఖర్, గుంటి వెంకటేశం, పులిపాటి ప్రసన్న, జూలూరు శ్రీను, జూలూరి ఆంజనేయులు, రావిరాల నగేష్ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సీతారాముల కళ్యాణ వైభోగాన్ని తిలకించారు.



## శిల్పారామం లో శ్రీరామ నవమి వేడుకలు

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ లో ని శిల్పారామం లో శ్రీరామ నవమి పండుగ పురస్కరించుకొని ఆదివారం శ్రీమతి ప్రవీణ వాడపల్లి శిష్య బృందం చే భరతనాట్య నృత్య ప్రదర్శనలో " శ్రీ రాముని చరితము" నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. దశరథ పుత్రకామేష్టి యాగం, శ్రీరామభరతలక్ష్మణశతృఘ్న జననం , విశ్వామిత్ర యాగం, సీత కళ్యాణం, రామవనవాసం, శూర్పణఖ ముక్కు చెవులు కోయడం, రావణాసురుడు ప్రవేశం సీత అపహరణం, హనుమంతుడు కలవడం, సుగ్రీవుడి స్నేహం, లంక దహనం, రామ రవాణా యుద్ధం, పట్టాభిషేకం ఘట్టాలను కళాకారులూ ప్రదర్శించారు. నందిని, శ్రేయ, అమూల్య, అనన్య, దీప్తి, అహనా, అనఘా, కాశ్వీ, స్వాతి, అధ్య, ప్రియా వర్షిణి, ధ్రువ, ప్రకృతి, రిషిక, గ్యానదా అదితి, ఆర్య, శశి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.





## తాజ్ పూర్ లో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవం. పట్టు వస్త్రాలు సమర్పించిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్- సంతోష్ దంపతులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ యాదాద్రి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ త్రిలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని,వేద పండితులు, ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది, శ్రీరామ నామస్మరణతో తాజ్ పూర్ గ్రామం మార్మోగింది, కళ్యాణానికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలను, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్- సంతోష దంపతులు సమర్పించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించిన గ్రామ ప్రజలు,



## హూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

చందా నాగర్ వార్త మిర్రర్ : హూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చందా నగర్ జాతీయ రహదారిపై చలివేంద్రం ను హూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ అదివారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ అనంతరం పాదాచారులకు మజ్జిగను అందచేశారు. వేసవి కాలంలో పాదచారుల దాహార్తిని తీర్చేందుకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం గత 10 సంవత్సరాలుగా ఏర్పాటు చేస్తున్నట్లు కొండ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్వాడీ సమాజ్ సభ్యులు సునీల్, రాజేశ్, హేమంత్ పాల్గొన్నారు.





## కన్నుల పండువగా లాలాపేట్ లో సీతారాముల కళ్యాణోత్సవాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 6..... శ్రీరామ నవమి వేడుకలను తార్నాక డివిజన్ లో ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. తార్నాక, లాలాపేట, శాంతినగర్లోని సీతారాముల దేవాలయంలో సీతారాముల కళ్యాణోత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. అనంతరం మహాప్రసాదాల(అన్నదానం) కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.ఈ వేడుకల్లో భాగంగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతశోభన్ రెడ్డి లాలాపేటలోని సీతారామాంజనేయ భజన సమాజంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. తీర్థప్రసాదాలను స్వీకరించారు. మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచంద్రరావు శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్నారు. సీతారాములను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీతారామాంజనేయ భజన సమాజం అధ్యక్షులు పోచయ్యయాదవ్, ప్రకాష్, ప్రమోద్, సాయినాథ్. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## సాహెబ్ నగర్ దుర్గస్థలి దేవాలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

### - ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా కళ్యాణ మహోత్సవ వేడుకలు

ఎల్బీనగర్, 6 ఏప్రిల్:బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ దుర్గస్థలి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ముద్దగాని సతీష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగ జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై సీతారాముల కళ్యాణం తిలకించి స్వామివారి ఆశీస్సులను తీసుకున్నారు. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా బి.ఎన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ హాజరై స్వామివారి కల్యాణమాసంలో పాల్గొన్నారు. అనంతరం సీతారామచంద్రస్వామి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కుమార్ గౌడ్, టెంపుల్ సెక్రటరీ నాగరాజు గౌడ్, శివలక్ష్మి, హరినాధ రావు, నరేందర్, వెంకన్న బాబు, శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.



## బాలింగ్ గౌతమ్ గౌడ్ దంపతులచే అంగరంగవైభవంగా సీతారాముల కళ్యాణం

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని హఫీజ్ పేట్ 109 డివిజన్ పరిధిలోని హఫీజ్ పేట్ గ్రామం లో గౌతమ్ గౌడ్ దంపతులచే ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ ఈ కార్యక్రమంలో పీ ఏ సీ చైర్మన్ మరియు శేరిలింగంల్లి ఎమ్మెల్యే అరెకెపూడి గాంధీ ఏ.సీ పీ హనుమంతరావు, చైర్మన్ జెర్రిపేట్ జైపాల్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ హఫీజ్ పేట కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ లు ,ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు.ఈ స్వామివారి కల్యాణంలో భక్తులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ వైభోగం

మందమర్రి ఏప్రిల్ 6: వార్త మిర్రర్ ప్రతినిధి



శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని పట్టణం, మండలంలోని పలు దేవాలయలలో ఆదివారం సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఎంతో వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. పట్టణంలోని అంగడి బజార్ శివకేశవ ఆలయం,యాపల్ రామాలయం,3వ జోన్ రామాలయం, పాలచెట్టు పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం,మార్కెట్ ప్రాంతంలోని సాయి బాబా,హనుమాన్ దేవాలయం, పాత బస్టాండ్ అభయాంజనేయ స్వామి ఆలయం, తదితర వైష్ణవ ఆలయాలలో వైభవోపేతంగా సీతారాముల వివాహ వేడుకలు నిర్వహించారు.సీతారాముల కళ్యాణం సందర్భంగా ఆలయాలను శోభాయసుందరంగా అలంకరించారు. ఉదయం నుండే భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆలయాలకు చేరుకొని, ఆనందోత్సాహాలతో కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. నిర్వహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు దేవాలయాలలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరై, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించారు. అదేవిధంగా రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్, డిఐజి పట్టణంలోని పాలచెట్టు పంచముఖి హనుమాన్ దేవాలయం సమీపంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆయా ఆలయాల కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## లిటిల్ జీనియస్ హైస్కూలు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పార్టీ.

కోరుట్ల వార్త మిర్రర్ ఏప్రిల్ 6.కోరుట్ల పట్టణంలోని స్థానిక పి బి గార్డెన్లో లిటిల్ జీనియస్ హైస్కూలు లో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు వీడ్కోలు పార్టీని నిర్వహించారు.పాఠశాల కరస్పాండెంట్ బండి మహాదేవ్ అధ్యక్షతన నిర్వహించబడిన ఈకార్యక్రమానికి కోరుట్ల మండల విద్యాధికారి శ్రీ గంగుల నరేశం ముఖ్య అతిథిగా హాజరై క్రమశిక్షణతో మంచి చదువు దానితో ఉన్నత స్థానాన్ని పొందాలని క్రమశిక్షణతో ప్రణాళికతో జీవితాన్ని దిద్దుకోవాలని అన్నారు.ముఖ్య అతిథిగా డాక్టర్ శ్రీమతి స్వాతి అనూప్ రావు మాట్లాడుతూ ఉన్నత విలువలు కలిగిన జీవితం ఉన్నత స్థానాన్ని స్థాయిని అందిస్తుందని దానికోసం నిరంతరం శ్రమించాలని చిన్ననాటి నుంచి క్రమశిక్షణతో చదువుకోవడమే మార్గమని అన్నారు.పాఠశాల పేరెంట్స్ టీచర్స్ అసోసియేషన్ సెక్రటరీ యూసుఫ్ అలీ గారు మాట్లాడుతూ జ్ఞానాన్ని పెంచుకొని థామస్ ఎడిషన్ బల్బును కనుగొనకపోతే మనం ఈరోజు చీకట్లో వుండేవారిమని అలా చిన్ననాటి నుండే పరిశోధనలు చేస్తూ కొత్తకొత్త విషయాలను కనుగొనాలని మంచి సైంటిస్టులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బండి మహాదేవ్ , హైస్కూల్ ప్రిన్సిపాల్ కలకుంట్ల రాధాకృష్ణ , ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద , ప్రీ-ప్రైమరీ ప్రిన్సిపాల్ సంధ్యారాణి , పాఠశాల డైరెక్టర్ కొత్త రాజు , పాఠశాల అడ్వైజర్ కటుకం శుకర్ , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ బండి లావణ్య , జ్యోతి , ఉపాధ్యాయులు ప్రమీల , సుధాకర్ , జీవిత , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తార్నాక శ్రీ సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుక



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 6... తార్నాక లోని శ్రీ సాయిబాబా టెంపుల్ ఆధ్వర్యంలో ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని పలు దేవాలయలలో ఆదివారం సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఎంతో వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణం సందర్భంగా ఆలయాలను శోభాయసుందరంగా అలంకరించారు.ఉదయం నుండే భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆలయాలకు చేరుకొని,ఆనందోత్సాహాలతో కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. నిర్వహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. వందలాదిమందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆకుల నాగభూషణం, పి.బాలరాజ్, ఎస్. ఇంద్రసేనారెడ్డి,ఆకుల శ్రీనివాస్, టి.వెంకట్, ప్రభాకర్ రెడ్డి, జయప్రకాష్, డాక్టర్ విట్టల్, సత్యనారాయణ తో పాటు ఆయా ఆలయాల కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## లాలాపేట్ సిరిపురి కాలనీలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 6.. తార్నాక డివిజన్ పరిధిలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. లాలాపేట్ సిరిపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణం కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి సిరిపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. భారీ ఊరేగింపు మధ్య స్వామి వారిని కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. వేదపండితులు భక్తులను స్వామివారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిరిపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శివరామిరెడ్డి, లీగల్ అడ్వైజర్ నాగిరెడ్డి, వీరభద్ర రావు, సాంబమూర్తి తో పాటు వందలాది మంది భక్తులు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. అనంతరం అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు.

# పల్లె పల్లెన్న బీజేపీ జెండా ఆవిష్కరణలు

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

## సంస్థాన్ నారాయణపురం బీజేపీ మండల శాఖ

సంస్థాన్ నారాయణపురం ఏప్రిల్ 06: (వార్త మిర్రర్)

భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ జెండా ఆవిష్కరించడం జరిగింది.అనంతరం మండలం కేంద్రంలోని 98వ బూత్ లో, లచ్చమ్మగూడెం గ్రామంలో,పుట్టపాక గ్రామంలో, గుజ్జ గ్రామంలో మల్లారెడ్డిగూడెం గ్రామంలోఅల్లందేవిచెర్వు గ్రామంలోబీజేపీ జెండాలను ఆయా గ్రామాల బూత్ అధ్యక్షులు ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ 1980 లో మొదలైన భారతీయ జనతా పార్టీ ప్రస్థానం నరేంద్ర మోడీ నేతృత్వంలో వరుసగా మూడుసార్లు గెలిచి, గత 11 సంవత్సరాలుగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, వారి స్ఫూర్తితో రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ ఒబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కిలి రాజు యాదవ్ జిల్లా నాయకులు వంగరి రఘు,దాసోజు వెంకటాచారి,



సంఘీశెట్టి లక్ష్మీనారాయణ, సంపతి సుధాకర్ రెడ్డి,ఉష్కాగుల గిరిబాబు,నందగిరి జగత్ కుమార్,బండమీది కిరణ్,కుకుడాల మహేందర్ రెడ్డి,సుర్వి వెంకటేష్ గౌడ్,బూస శీను,ఎలిజాల శీను,నర్రి నర్సింహా,నెల్లికంటి శ్రీశైలం ,గోల్లూరి సాయి, వీరమళ్ళ అరుణ్,బద్దం యాదయ్య, కిరణ్, చక్రి ,గూడూరు మంజునాథ్ రెడ్డి బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





## కిష్టంపేట లో ఘనంగా సీతారాముల కళ్యాణం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 6

శ్రీరామ నవమిని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని వివిధ గ్రామాల్లోగల రామాలయాలు, ఆంజనేయ స్వామి ఆలయాల్లో సీతారాముల కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కిష్టంపేట గ్రామంలోని ప్రసిద్ధ ఆంజనేయ స్వామి ఆలయంలో గ్రామస్తులు రాములోరి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. సీతారాములను పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించి కళ్యాణం జరిపించారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణలు, బాజా బజంత్రీలతో సీతమ్మ, రామచంద్రస్వామి వార్ల కళ్యాణం జరిగింది. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించి పులకించారు. కాగా శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామస్తులు ఉదయం నుంచే ఆలయానికి బారులు తీరారు. సంప్రదాయ వస్త్రధారణలో ఆలయానికి వచ్చి పూజలు చేశారు. సీతారాముల ఆశీస్సులతోపాటు ఆంజనేయస్వామి ఆశీర్వాదాలను కూడా తీసుకున్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. శోభయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వసితులను గ్రామ ప్రజలు అభినందించారు.



## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన బాల్యం వెంకటాచలపతిని అభినందించిన

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరి వీరారెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన బాల్యం వెంకటాచలపతిని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరి వీరారెడ్డి, నారాయణపూర్ మండల ఓబీసీ అధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్, బిజెపి నాయకులు గోవర్ధన్ రెడ్డి, ఈ సందర్భంగా దోనూరి వీరారెడ్డి మాట్లాడుతూ న్యాయవాదుల హక్కులను కాపాడుతూ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుస్తూ న్యాయవ్యవస్థను బలోపేతం చేయాలని తెలిపారు



## వినోబా నగర్ లో వికాస తరంగిణి.... శ్రీ వైష్ణవ నామ సంకీర్తన సదస్సు ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుక

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 6...తార్నాక డివిజన్ పరిధిలోని లాలాపేట్ వినోబా నగర్ లో వికాస తరంగణి, శ్రీ వైష్ణవ నామ సంకీర్తన సదస్సు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఎంతో వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణం సందర్భంగా కళ్యాణ మండపాన్ని శోభాయసుందరంగా అలంకరించారు.ఉదయం నుండే భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో కళ్యాణ వేదికకు చేరుకొని ఆనందోత్సాహాలతో కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. నిర్వహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. వందలాదిమందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 20 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీనివాసరావు, నాగేందర్ రావు తో పాటు పలువురు పాల్గొన్నారు.



## అల్లీపూర్ లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 6


శ్రీరామ నవమి పురస్కరించుకొని రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం హనుమాన్ శోభ యాత్ర చేయడం జరిగింది. అనంతరం. ఉత్సవమూర్తులను సంప్రదాయబద్ధంగా ఏర్పాటు చేసి వేదిక పైన ఆసీనులను చేసి హనుమాన్ దేవాలయ అర్చకులు వినయ్ అయ్యగారు ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో అధికారులు, భక్తులు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత, తాసిల్దార్ ఎండి ఖయ్యూం, కార్యదర్శి శేఖర్, కారోబార్ రాజేందర్, నాయకులు అనుమల్ల మహేష్-సుజాత, సింగిల్ విండో చైర్మన్ యాదవనేని రాజలింగం, మాజీ ఎంపిటిసి మోర విజయలక్ష్మి-వెంకటేశ్వర్లు, బాలే చంద్రశేఖర్, పొట్టవత్తి నాగ భూషణం, అనుమల్ల రాజ్ కుమార్, హనుమాన్ దేవాలయ ఉత్సవ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.



## సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న-స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తా లో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం బ్రహ్మశ్రీ పగిడిమర్రి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో రాపర్తి సురేష్ గౌడ్ పాల్గొన్నారు.ఈ వేడుకకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి సీతారాముల కల్యాణాన్ని తిలకించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వద్దేపల్లి రాములు సాగర్, కొండ గిరి గౌడ్, రాచకొండ రవీంద్ర చారి, గుండమల్ల సతీష్, తెలంగాణ బిక్షం,పార్ల కుర్ల సతీష్, పాలకూర గిరి గౌడ్, చిలువేరు బిక్షం, దాచేపల్లి ఉమాశంకర్, రమేష్ గౌడ్ ఏపూరి సతీష్, బల్లెం రామస్వామి,బకారం నాగరాజు, సాధు వెంకన్న, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## సీతారాముల సేవలో ఐతగోని యాదగిరి గౌడ్



మర్రిగూడ,(వార్త మిర్రర్):ఆత్మ సంతృప్తి, జీవిత ఆనందం కేవలం భగవంతుని ఆరాధనతోనే కలుగుతుంది అనడంలో ఏమాత్రం సందేహం లేదు.. తాను పుట్టిన ధర్మ సంక్షేమం కోసం మనుషులు ఎంతో కొంత భగవంతుడి సేవ కోసం ఉపయోగించాలి.. అలాంటి సేవా కార్యక్రమాన్నే ఇందుర్తి గ్రామానికి చెందిన ఐతగోని యాదగిరి చేశారు.. శ్రీరామ నవమి సందర్భంగా సీతారాములు, లక్ష్మణుడు, హనుమంతుడి విగ్రహాలను ఆలయానికి వితరణ చెయ్యడమే కాకుండా, ఆంజనేయ స్వామి ఆలయ పైకప్పును నిర్మించారు. భగవంతుడిపై యాదగిరి గౌడ్ కి ఉన్న భక్తి, ప్రజల శ్రేయస్సు కోసం ఆయన చేసిన సేవా దృక్పదాన్ని ప్రజలు కొనియాడారు.. తాను పుట్టిన గ్రామపరిధి ప్రజలకు తన వంతు ఏదో ఒక రకమైన సేవా కార్యక్రమాలు యాదగిరి గౌడ్ చేస్తున్నాడు. ఆయన చేసిన సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, నాయకులు ఆయనను దైవ సన్నిధిలో సన్మానించారు.. అనంతరం కుంభం మదన్ రెడ్డి అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు నాగబండి నర్సింహా, ఐతగోని రఘు గౌడ్, తాజా మాజీ ఎంపిటిసి ఊరిపక్క సరితనాగేష్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు చెరుకు లింగం గౌడ్, గణేష్ గౌడ్, వనం యాదయ్య, పులి నర్సింహ, సీపీఎం నాయకులు ఎర్పుల యాదయ్య, దొడ్డి శ్రీను, శివ గౌడ్, యాసినా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..